## కామెడీ కథ

''నమస్కారం! ...రుదర్శన్ కేంద్రం ('ముందే చెప్పాం-మా తప్పేం లేదు' సుమా అన్నట్టు చేతులు జోడించి మరీ చెప్పింది ఎనౌన్సర్). ఇప్పుడు ప్రేక్షకులకెంతో ఇ(క)ష్టమైన జాబులు-జవాబులు కార్యక్రమం ప్రసారమవుతుంది.! 'చూస్తే చూడండి మీ ఖ...' అన్నట్టు ఎనౌన్స్‌మెంట్ ముగిసింది.

# జాబులు-జవాబులు

బుల్లితెరమీద హిడింబి, హిరణ్య కశ్యప్ గార్లు ...త్త రాల కట్టలతో ప్రత్యక్షమయ్యారు. ''నమస్కా...'' అంటూ ఇద్దరూ కలసి ప్రేక్షకులని పలకరించా... (మనలో మనమాట...వారు ప్రసారం చేస్తున్న కా...క్ర మాల్ని ఓపిగ్గా చూస్తూ...రకరకాల వికారాలకి ...రౌ తున్న ప్రేక్షకజనానికి సాష్టాంగ దండ ప్రణామ...ు చేసినా తప్పులేదు)

''హిడింబిగారూ! ఈ వారం చాలా ఉత్తరాలు వచ్చినట్టున్నాయే. ఒక్కొక్కటే చదవండి...'' కాలుమీద కాలేసుకుని కూర్చుంటూ అన్నాడు హిరణ్యకశ్యప్.

''అలాగే హిరణ్యకశ్యప్‌గారూ! ఈసారి ఉత్తరాలన్నీ మనం కొత్తగా ప్రసారం చేస్తున్న సీరియల్స్ గురించే వచ్చాయండి. ముందుగా ఈ ఉత్తరాన్ని చదువుతాను వినండి..'' అంటూ తను కట్టుకొచ్చిన జరీ అంచు కొంగు ప్రేక్షకులకి సరిగా కనిపిస్తుందో లే...ని ఓసారి సరిచేసుకుని చదవడం మొదలుపె...ది హిడింబి.

''అయ్యా! తమరు మధ్యాన్నం రెండున్నర గ...ల నుండీ ఐదుగంటల దాకా ఏకధాటిగా తలమీద స...త్తితో మోదినట్టుగా ప్రసారం చేస్తున్న మీ సీరియల్స్ ...టికి మా కోడలు తట్టుకోలేక, ఉక్కిరిబిక్కిరై ఊపిరాడక ...పా కట్టేసింది. కిరసనాయులు పోసి తగలేయాలా, పీ...సికి చంపాలా...అని తేలక కొట్టుకుంటున్న మా సహ...్యని సులభంగా పరిష్కరించినందుకు, మీకు ఆజన...తం రుణపడి ఉంటాం...'' అని రాస్తున్నారు గంగ...ల పాలెం నుంచి గయ్యాళి గంపమ్మగారు...'' ...రం ముగించి ఓసారి ముంగురులని సవరించు...ంది హిడింబి.

''మా సీరియల్సు మీ సమస్యలని కూడా ప...ష్కరిస్తున్నందుకు మాకు చాలా ఆనందంగా ఉం...డి. తర్వాత ఉత్తరం చదవండి హిడింబి గారూ...''.

''కాలక్షేపనగర్ నుండీ పనిలేనేశ్వరిగారు ఇలా రాస్తున్నారు. 'స్వప్నాలరేవు' సీరియల్‌లో హీరో తల్లి కడుతున్న జరీ చీరెలు చాలా బావున్నాయి. కట్టిన చీరెని కట్టకుండా కడుతున్న ఆవిడ చీరల్ని చూడ్డం..లెక్కబెట్టడంతో నాకు చక్కగా టైమ్ పాస్ అవుతుందంటున్నారు..''

''మీకు టైమ్ పాస్ చక్కగా అవుతున్నందుకు మాకూ సంతోషమే కదండి...''

''తర్వాత ఉత్తరం...మీరు మూడున్నర సంవత్సరాలుగా కసిదీరా ప్రసారం చేస్తున్న 'ఏటిగీతాలు' సీరియల్‌కి అసలు ముగింపు వుందో లేదో దయచేసి చెప్పగలరు. మంచాన ఉన్న మా మావగారు ఆ సీరియల్ ముగిసేదాకా చచ్చేది లేదని భీష్మించుక్కూర్చున్నారు. ఆయనకి చాకిరి చెయ్యలేక మధ్యన నేను ఛస్తున్నాను. ఎక్కడ సీరియల్‌ని మిస్ అవ్వాల్సి వస్తుందోనని ప్రాణాల్ని బిగపెట్టుకుని మరీ బ్రతుకుతున్నాడాయన! నా మీద దయవుంచి ఈ సీరియల్‌ని త్వరలో ముగించగలరు- అంటున్నారు ఓర్పులగూడా నుంచీ సహనాలరావుగారు...నవ్వుతూ ఉత్తరం చదవడం ముగించింది హిడింబి.

హిరణ్యకశ్యప్ సినిమా హీరోలా ఓ నవ్వు నవ్వి ''సహనాలరావుగారూ.. మీరు మరి కాస్త సహనం తెచ్చుకోక తప్పదండీ...ఎందుకంటారా? 'ఏటిగీతాలు' సీరియల్ ఎప్పుడు ముగుస్తుందో, అసలు ముగుస్తుందో లేదో కూడా మనం చెప్పలేమండీ..'వాన రాకడా ప్రాణం పోకడలా' ఈ డైలీ సీరియల్స్ ప్రారంభాలు-ముగింపులు ఆ భగవంతుడు కూడా తేల్చిచెప్పలేని విషయం. ఆ...తర్వాత ఉత్తరం ఏవిటి హిడింబిగారూ?''

**''జీడిపాకంలాంటి మా సాగుడు పీకుడు సీరియళ్ళని ఇప్పుడిప్పుడే ముగించే ఉద్దేశ్యం మాకెంతమాత్రం లేదు ఘోరమార్తాండగారూ! ఎంతకాలం సాగదీయగలిగితే అంతకాలం సాగదీసి ప్రసారం చేయాలని మేమంతా కంకణం కట్టుకున్నాం. మీరే విషయంలో నిశ్చింతగా వుండొచ్చు...'' అంటూ హిరణ్యకశ్యప్ చేయి వా... టైము చూసుకున్నాడు.**

హిడింబి ఓసారి చీర కుచ్చెళ్ళని సవరించుకుని తర్వాత ఉత్తరం చదవడం ప్రారంభించింది. ''మీరు రెండున్నర నుండీ, ఐదుగంటల దాకా ప్రసారం చేస్తున్న సీరియళ్ళని మేం స్కూళ్ళకి వెళ్తుంటటం వల్ల మిస్ అవుతున్నాం. అందుకని వీటిని అర్ధరాత్రి ప్రసారం చేయగలరు. పెద్దలను నిద్రపుచ్చి అర్ధరాత్రి దొంగతనంగా 'ఎ' సర్టిఫికేట్ కార్యక్రమాలు చూసేది ఎలాగూ మేమే కాబట్టి...మీ సీరియళ్లని కూడా నిద్రమేల్కొని మరీ ఆనందంగా చూస్తాము'' అంటున్నారు ఒకటవ తరగతి పిల్లలందరూ డామిట్ గిబ్లిక్ స్కూలు నుండీ...''

''చిరంజీవులారా! మీకు మా సీరియళ్ళ మీద వున్న శ్రద్ధకి చాలా సంతోషంగా ఉంది. అర్ధరాత్రి నిద్రమేల్కొని, చదువుసంధ్య మానేసి మరీ టీవీ ప్రోగ్రాముల్ని చూసే మీలో బాగుపడే లక్షణాలు మెండుగా కనబడుతున్నాయి. అందుకే మీ సూచనని తప్పక పరిశీలిస్తాం'' అంటూ హిరణ్యకశ్యప్ తల పక్కకు తిప్పి హిడింబి వైపు చూసి ''తర్వాత చదవండి...'' అన్నాడు.

హిడింబి ఓసారి అనవసరంగా పైట సర్దుకుని, ''ఆ...ఈ ఉత్తరం ఎవరు రాసారంటే, వింతలపేట నుండీ అతిశయోక్తులరావుగారు. వారేమంటున్నారంటే -మీ ఏటిగీతాలు సీరియల్‌లో హీరో ఏం అదరగొట్టేస్తున్నాడండీ. ఏ పనైనా అలవోకగా చేసి పారేసే ఆ నైజం. అప్పుడప్పుడూ వెల్లడించే మానవాతీతశక్తులు..ఓహ్...ఆ లీలా మానుష వేషధారి ఆ జగన్నాటక సూత్రధారి....కత్తిపోట్లకి గురైకూడా బ్రతకగల మృత్యుంజయుడు వేసుకున్న షర్టు నలక్కుండా వందమందితో పోరాడగల ధీరోదాత్తుడు...అద్భుతమండీ అద్భుతం! రాముడు రాయిని నాతిగా చేసాడంటే నమ్మాం. కృష్ణుడు గోవర్ధనగిరిని చిటికెన వేలితో ఎత్తాడంటే నమ్మాం. సుమతి సూర్యుణ్ణి ఆపేసిందంటే నమ్మాం. సావిత్రి యముడుతో పోట్లాడి మరీ భర్తని తిరిగి బ్రతికించుకుందంటే నమ్మాం. ఇప్పుడు మీ హీరోగారి లీలల్ని నమ్ముతున్నాం. వాళ్ళకున్న శక్తేదో మీ హీరోగారికీ ఎందుకుండకూడదూ! ఆ శక్తి ఇప్పుడెందుకు పని చెయ్యదు? కాబట్టి ఈ అన్నాచురాలిటీలనన్నీ నోర్మూసుకుని వొప్పేసుకుంటున్నాం (వొప్పుకోక ఛస్తామా) సీరియల్ నిర్మాతకి, దర్శకుడికీ తర్కజ్ఞానం బాగా వున్నందుకు సంతోషంగా మురిసి ముక్కలైపోతూ...ఆనంద భాష్పాలు కారుస్తూ...శెలవు తీసుకుంటున్నాను...'' చదవడం ముగించి తనూ ఆనందభాష్పాలను చీరకొంగులో అద్దుకుంది హిడింబి.

''మీ అభిమానంతో మాకూ ఆనందభాష్పాలు తెప్పించారు అతిశయోక్తులరావుగారూ..'' కళ్ళజోడు తీసి మరీ కళ్లు తుడుచుకున్నాడు హిరణ్యకశ్యప్.


''తరువాత ఉత్తరం ఇదండీ..దీన్ని రాస్తున్నది మంచానపడ్డ నాంచారయ్యగారు బొక్కలగూడా నుండీ...'' ఆనంద భాష్పాలను తుడుచుకోవడం వల్ల మేకప్ ఏదైనా చెడిందేమోనన్న అనుమానంతో ఓ క్షణం ఆగింది హిడింబి.

''ఏం రాసారో చదవండి హిడింబిగారూ...'' షర్ట్ స్లీవ్స్‌ని సరిచేసుకుంటూ అన్నాడు హిరణ్యకశ్యప్.

''మొన్నొకరోజు తలనొప్పి వచ్చి ఆఫీసుకి శెలవు పెట్టి ఇంట్లో వున్నాను. పొరపాటో, గ్రహపాటో కానీ-మధ్యాన్నం రెండున్నర నుంచీ ఐదింటి వరకూ వస్తున్న మీ శరపరంపర లాంటి నాలుగు సీరియళ్లని, బుద్ధి ఎక్కువై చూశాను. అంతే, ఏదో వింతరోగం పట్టుకుని హాస్పిటల్ పాలైయ్యాను. నాకొచ్చిన రోగం ఏదో డాక్టర్లకి కూడా అంతుచిక్కడం లేదు. నానా హైరానా పడి చివరికి వారు తేల్చిందేమిటంటే నాకొచ్చిన రోగం 'నాకబికిగంసీ' వైరస్ (నానా కచడా బిచడా కిచిడీ గందరగోళ సీరియళ్ళ వైరస్) అట. ఇది ఎయిడ్స్‌కన్నా భయంకరమైన జబ్బుట. దీనికి మందు ఇంకా కనిపెట్టలేదట. ఇప్పుడు నాకేది దారి నాయనో...అని బాధ పడుతున్నారండీ..'' చదవడం ముగించి తలెత్తి హిరణ్యకశ్యప్ వైపు చూసింది హిడింబి.

''మీకు వచ్చిన జబ్బుకి మేం చాలా చింతిస్తున్నాం. మంచానపడ్డ నాంచారయ్యగారూ! మేం త్వరలో ప్రసారం చేయబోతున్న మరో రెండు కొత్త డైలీ సీరియళ్లని శ్రద్ధగా చూడండి. మీక్కాస్త మనఃశాంతి కలుగుతుంది...'' కెమెరా వైపు సానుభూతిగా చూస్తూ చెప్పాడు హిరణ్యకశ్యప్.

''తర్వాతి ఉత్తరం ఏవిటంటే...మీరు క[illegible]ంగా, మీ కక్షదీరా రెండున్నర గంటలపాటు ఏకధాటిగా ప్రసారం చేస్తున్న విరామమేలేని వరుస సీరియళ్లని వీక్షిస్తూ...ప్రతీ సీరియల్‌లోనూ అవే ముఖాలు కనబడ్డం, ఏ సంఘటన ఏ సీరియల్ తాలూకోనో గుర్తు రాకపోవడం, దాంతో తికమక, మ కతిక పడి గుర్తు తెచ్చుకునేందుకు తంటాలు పడే కార్యక్రమంలో మా నెత్తిమీద జుట్టంతా పీకేసుకున్నాం.



ఇప్పుడు పీక్కోడానికి మా నెత్తి మీద జుట్టులేదు. తిరుపతి వెళ్ళకుండానే తిరుపతి గుళ్లయిపోయాయి. అయినా సీరియల్స్ మధ్య తికమక మాత్రం తీరలేదు అని రాస్తున్నారు పీకుడుపేట నుంచి గుండుగౌడుగారు...'' ఉత్తరం లోంచి తలెత్తి కెమెరాలోకి చూసి నవ్వింది హిడింబి.

హిరణ్యకశ్యప్ కూడా కెమెరా లోకి చూసి అందంగా నవ్వడానికి ప్రయత్నించాడు. ''గుండుగౌడ్‌గారూ! మేం ప్రసారం చేస్తున్న అన్ని సీరియల్స్‌లోనూ పాత్రధారులకి కరువొచ్చినట్టు, అవే ముఖాలు కనబడుతున్నా, వారిని గుర్తుపెట్టుకోవడానికి చేసే ప్రయత్నంలో మీ కుటుంబ సభ్యులు మీ తలకాయలమీద జుట్టును కోల్పోయినందుకు మేం చాలా చింతిస్తున్నాం. 'త్వరలోనే బోడిగుళ్లమీద జుట్టు మొలచుటెట్లా?' అన్న కార్యక్రమాన్ని రూపొందించి ప్రసారం చేయగలం. మీలా సీరియళ్లని చూస్తూ జుట్టు కోల్పోయిన వారందరికీ ఇది ఉపయోగకరంగా ఉండగలదని ఆశిస్తున్నాం..''

''తర్వాతి ఉత్తరం పిచ్చేశ్వరరావుగారు, పెర్రి బాగుల గూడ నుండీ ఇలా రాస్తున్నారు. మీరు పిచ్చిపట్టినట్టుగా క్షణం విరామం లేకుండా వరసపెట్టి ఏకధాటిగా ప్రసారం చేస్తున్న నాలుగు డైలీ సీరియళ్లని చూస్తూ..మేం ఏమైపోతున్నామో మాకే తెలియడం లేదు. ఏం చేస్తున్నామో అంతకంటే తెలియడం లేదు. మాకేం జరుగుతుందో అంతుపట్టడం లేదు. మా కుటుంబ సభ్యులమందరం పిచ్చిపిచ్చిగా మాట్లాడ్డం మాలో మేమే గొణుక్కోవడం చేస్తున్నాం. మా ఫ్యామిలీ డాక్టరు మమ్మల్నందర్నీ మెంటల్ హాస్పిటల్‌లో చేరమని సలహా ఇచ్చాడు. కానీ మా దురదృష్టం కొద్దీ...ఏ మెంటల్ హాస్పిటల్‌లోనూ మమ్మల్ని చేర్చుకోలేదు, ఖాళీ లేక! ఇప్పటికే దేశంలోని పిచ్చాసుపత్రులన్నీ జనంతో కిటకిటలాడిపోతున్నాయిట. మా పిచ్చి కుదిరేదెలాగో తెలియడం లేదు అని రాస్తున్నారండి పాపం..'' సానుభూతిగా అంది హిడింబి.

''మేం వెంటనే ముఖ్యమంత్రిగారితో సంప్రదించి త్వరలో మరికొన్ని పిచ్చాసుపత్రుల్ని నిర్మించే ప్రయత్నం చేస్తాం. ఎలాగూ అతి త్వరలో మరో రెండు డైలీ సీరియళ్ళు ప్రారంభించనున్నాం. కాబట్టి పిచ్చాసుపత్రుల ఆవశ్యకత పెరగనున్నదని కూడా మాకు తెలుసు. కొత్త పిచ్చాసుపత్రి వెలిసిందాకా కాస్త ఓపిక పట్టండి పిచ్చేశ్వరావుగారు...'' అంటూ హిడింబి వైపు చూశాడు హిరణ్యకశ్యప్, తరువాతి ఉత్తరం చదవమన్నట్టుగా!

**విశారద**

''ఈ ఉత్తరం సమాజోద్ధారక్‌గారు ఫ్లవ్‌నగర్ నుండీ రాస్తున్నారు..మీ ముందు చూపు, మారదృష్టి కడంగు శ్లాఘనీయం. మీ దేశ సేవ అమో ం. జనం మీద పగబట్టినట్టు ఒకదాని వెనుక ఒక ఎడాపెడా వాయించేస్తున్న మీ సీరియళ్లని చూసి జనం క్కతిప్పు కోలేకుండా వున్నారు. ఏ సంఘటన ఏ సీ ల్లో జరి గిందో గుర్తు రాక గిలగిలకొట్టుకుంటున్నారు అర్జునుడి బాణాల్లా వొదులుతున్న మీ సీరియళ్ల ధా జనానికి వూపిరాడడంలేదు. జనాభా సమస్య జటి అవుతున్న ఈ తరుణంలో జనాభాని ఎలా అదుపుచే లో తెలి యక ప్రభుత్వం కూడా అయోమయంలో పోయిన ఈ సమయంలో, మీరు నడుం బిగించి, రకాల సీరియళ్లని మారణాస్త్రాలుగా ప్రయోగి జనం మీదకి వదలి...తద్వారా దేశ జనాభాని త స్తున్న మీ కృషి ఎనలేనిది. మీకిదే నా జోహోర్లు... అంటూ మనల్ని తెగ పొగడేస్తున్నారండి...'' మ సిపోతూ చెప్పింది హిడింబి.

''మీ పొగడ్తలకి కృతజ్ఞతలు సమాజోద్ధా గారూ! మా కృషిని మీరైనా అర్థం చేసుకున్నందుక మాకెంతో గర్వంగానూ, ఆనందంగానూ ఉంది.'' అంటూ హిడింబి వైపు తిరిగి, ''టైమ్ ఐపోవస్తోంది. తరువాతి ఉత్తరం గబగబా చదవండి హిడింబిగారూ'' క్రాఫ్ సవ రించుకుంటూ అన్నాడు హిరణ్యకశ్యప్.

''అలాగేనండి. ఈ ఉత్తరాన్ని రాసి వారెవ రంటే...చోర మార్తాండ బందిపోటు కాల నుండి. వీరేం రాస్తున్నారంటే- మీరు మధ్యాహ్నం డున్నర నుండీ ఐదుగంటల దాకా యమపిచ్చిగా ప్రసారం చేస్తున్న సీరియల్స్‌ని జనం వెర్రిమొఖ సుకుని చూస్తూ...టీవీల ముందే ఫెవికాల్‌తో అతికి నట్లుగా కూర్చుండిపోతున్నారు. ఒకే ముఖాలు అన్ని యల్స్ లోనూ వరుసగా దర్శనమివ్వడం దెబ్బమీద వేసిన ట్టుగా, సీరియల్ వెంట సీరియల్ ఇంటర్వే అయినా లేకుండా ప్రసారం కావడం, దీంతో ఏ ఇన్ని టు ఏ సీరియల్‌లోదో, ముందురోజు ఏ సీరియల్ డ ఆగి పోయిందో, గుర్తు తెచ్చుకోవడానికి తంటా పడ్తూ అందరిళ్లలోనూ జనమంతా...ఆబ్సెంట్ మైండెడ్‌గా వుంటున్నారు. ఇది మాకు చాలా ఉప స్తోంది. నాలుగు సీరియళ్లు ప్రసారం అవుతు న్నంత సేపూ జనం టీవీల ముందే కదల కుండా కూర్చోడం, సీరియల్స్‌లోని జరిగి పోయిన సంఘటనల్ని గుర్తుకు తెచ్చుకునే ప్రయత్నంలో వారి బుర్రలు అక్కడ వుండ కపోవడం వల్ల మా పని చాలా సులువవు తున్నది. ఇంట్లో మనుషులు వుండగానే (తలుపులు, తాళాలు బద్దలుకొట్టే శ్రమలే కుండా) ఇల్లంతా దోచుకుని పోగలుగుతు న్నాము. టీవీ వున్న రూముతప్ప, మిగతా రూముల్లోని సామానంతా మూటలు కట్టి, రిక్షా పిల్చుకొచ్చి మరీ...తీరిగ్గా నిదా నంగా వేసుకెళ్తున్నా, టీవీ ముందున్న జనం గుర్తించే స్థితిలో లేరు. మీరీ రకంగా పరోక్షంగా మాకు చేస్తున్న సహాయానికి మా ఆలిండియా బందిపోట్ల సంఘం తర పున నా కృతజ్ఞతలు అందచేస్తున్నాను. మీరు వీలైనంత కాలం, ఇలాగే ఆ సీరియళ్లని వీలైనంత వరకూ జీడిపా కంలా సాగదీస్తూ వీలైనన్ని సంవత్సరాలు కొనసాగిస్తే, మేం టీవీ వున్న ఇళ్లన్నింటినీ దోచుకునేందుకు సహాయం చేసిన వారవుతారు...అని రాస్తున్నారండి'' మడత పడిన చీరె అంచును సరిచేసుకుంటూ అంది హిడింబి.

''జీడిపాకంలాంటి మా సాగుడు పీకుడు సీరియ ళ్ళని ఇప్పుడిప్పుడే ముగించే ఉద్దేశ్యం మాకెంతమాత్రం లేదు చోరమార్తాండగారూ! ఎంతకాలం సాగదీయగలి గితే అంతకాలం సాగదీసి ప్రసారం చేయాలని మేమంతా కంకణం కట్టుకున్నాం. మీరీ విషయంలో నిశ్చింతగా వుండొచ్చు...'' అంటూ హిరణ్యకశ్యప్ చేయి చాచి టైము చూసుకున్నాడు.

''ఇక ఐదు నిమిషాలే టైముంది. ఇంకో ఉత్తరం గబగబా చదవండి హిడింబి గారూ...'' అన్నాడు కాలరు సరిచేసుకుంటూ.

''అలాగేనండీ...మీరు ఏకధాటిగా మూడున్నర సంవత్సరాల నుండీ ప్రసారం చేస్తున్న సీరియల్ 'ఎటిగీ తాలు'లో రోజురోజుకీ పుట్టుకొస్తున్న కొత్త కేరెక్టర్లనీ, చిత్ర విచిత్రమైన మలుపులు తిరుగుతూ, ఎంత సాగదీయవ చ్చునో అంత సాగదీస్తూ మాకందిస్తున్న కొండవీటి చాంతాడుని మించిన కథని, దాని కమామిషుని గుర్తుపె ట్టుకోవడం మానవమాత్రుల తరం కాదని నేనూ, మన బుర్రలకి పదును పెట్టడానికే మీరీ సీరియళ్ళని ప్రసారం చేస్తున్నారని నా స్నేహితురాలూ వాదించుకుంటున్నాం. మాలో ఎవరిది కరెక్టు? అని అడుగుతున్నారు తోచీతోచ నమ్మ, తిన్నదరగనమ్మగార్లు వాదోపవాదాల వాడ నుండి.'' ఎవరిది కరెక్టు అంటాడోనని హిరణ్యకశ్యప్ వైపు ఆసక్తిగా చూసింది హిడింబి.

హిరణ్యకశ్యప్ హీరోలా కెమెరా వైపు ఓ పోజిచ్చి, చిరునవ్వు నవ్వాడు. షర్టు కిందికి లాక్కున్నాడు. ''మా సీరియళ్ల గురించి మీరు వాదనలు, ఛాలెంజిలు చేసుకో వడం మాకు చాలా సంతోషాన్నిస్తోందండి. కాని ఒక్క మనవి. మీరీ వాదనలు శిగపట్లు సాగిస్తూనే గుడ్డెద్దు చేలో పడ్డట్టుగా సాగే మా సీరియళ్లని పనిపాటా, చదువు సంధ్యా మానేసి మరీ శ్రద్ధగా చూస్తూ...పొగుడుతూ మాత్రమే ఉత్తరాలు రాయాలని సవినయంగా మీకు మనవి చేసుకుంటున్నాం.'' అంటూ హిడింబి వైపు తిరి గాడు.

తర్వాతి ఉత్తరం చదవడం మొదలుపెట్టింది హిడింబి.

''ఇది పిచ్చి నాగన్నగారు ఇక్కట్లపేట నుండీ రాస్తు న్నారండి..మీరు గంటలకొద్దీ ప్రసారం చేస్తున్న సీరి యళ్లు చూస్తూ మా ఆవిడ ఇంట్లో పని చెయ్యడం మానే సింది. వంట చెయ్యడం పూర్తిగా మానేసింది. నేనే చెయ్యి కాల్చుకోవాల్సి వస్తోంది. పిల్లలతోబాటూ ఆవిడకి అన్నం తినిపించాల్సిన పరిస్థితి ఏర్పడింది. నా ఖర్మ ఇలా కాలుతుందని నేను కల్లో కూడా అనుకోలేదు దేవుడో...అని బాధపడుతున్నారండీ'' తనూ ఇంట్లో అదే ఘనకార్యాన్ని చేస్తున్న హిడింబి వస్తున్న నవ్వునాపు కుంది.

తన పరిస్థితీ అదేక కావడంతో హిరణ్యకశ్యప్ ఒక క్షణం ఉలిక్కిపడి, అంతలోనే సర్దుకున్నాడు. మొహానికి నవ్వు పులుముకుని- ''చూడండి పిచ్చి నాగన్నగారూ! భార్యాభర్తలన్నాక సర్దుపోవాలండీ. ఇద్దరిలో ఎవరు వంట చేస్తే ఏవిటి చెప్పండి? అందరూ తినడం ముఖ్యంగానీ, అంతే కదండీ హిడింబిగారూ'' అనడి గాడు హిడింబిని చూస్తూ!

''ముమ్మాటికీ అంతేనండి..'' ఖచ్చితంగా వచ్చింది జవాబు.

''చదవాల్సిన ఉత్తరాలు ఇంకా చాలా వున్నట్టు న్నాయే...'' అంటూ ఉత్తరాల కట్టని ప్రేక్షకులకి చూపించాడు హిరణ్యకశ్యప్!

''అవునండి'' స్టయిల్‌గా చెప్పింది హిడింబి.

''టైమైపోయింది కదా. ప్రేక్షక మహాశయులారా! మా సీరియల్స్‌ని చూస్తూ మీరింకా క్షేమంగా ఆరో గ్యంగా బతికి బాగుండి మాకు ఉత్తరాలు రాయగలిగితే తిరిగి వచ్చేవారం 'జాబులు-జవాబులు' కార్యక్ర మంలో కలుసుకుందాం. అందాకా శెలవు. నమ స్కారం..'' అంటూ హిడింబి, హిరణ్యకశ్యప్‌లిద్దరూ నమస్కారం చేసి శెలవు తీసుకున్నారు.

తిరిగి ఎనౌన్సర్ తెరమీదికి వచ్చింది.

''ఒకదాని వెనుక ఒకటి కలగాపుల గంగా, కంగాళీగా ప్రసారమవుతున్న మా సీరియళ్లని గుర్తుపెట్టుకోడానికీ, తికమక పడకుండా వుండడానికీ మా ప్రేక్షకులకు కొన్ని కిటుకులను తిక్కశంకర్‌గారు తెలియ చేస్తారు. మరి మా ప్రేక్షకులు జాగ్రత్తగా వింటారు కదూ...''

★

